నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గురువారం30
మే 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు

# తూకాల్లో మోసాలు...... వినియోగదారుని జేబులకు చిల్లులు







## -కొనుగోలు దారులకు కుచ్చు టోపీ

## -నిద్రావస్థలో తూనికలు, కొలతలు శాఖ అధికారులు

**నెల్లూరు బ్యూరో చీఫ్, మూరంరెడ్డి సుబ్బారెడ్డి (మేజర్ న్యూస్)** ప్రజలు ప్రస్తుతం నిత్యం వస్తు సేవలపై ఆధారపడుతున్నారు. ఉదయం లేచింది మొదలు ప్రతిదీ కొనుగోలు చేయాల్సిందే. నిత్యావసర వస్తువులు ఉప్పు మొదలు కొని ప్రతి వస్తువు కొనుగోలు చేస్తుంటారు. కొనుగోలు చేసే వస్తువు నాణ్యత ఉందా... కొలతలు సక్రమంగా ఉన్నాయా.... అంటే అనుమానమే. నాణ్యత ప్రమాణాలకు లోబడిన వస్తువులు వినియోగదారుడుకి అందడం లేదంటే అతి శయోక్తి కాదు. నేడు మార్కెట్ లో కొనుగోలు చేసిన వస్తువుల తుకాల్లో, కొలతల్లో పెద్ద ఎత్తున మోసాలు జరుగుతున్నాయి.అయితే ఈ మోసాలను పర్యవేక్షించేందుకు ఉన్నా తూనికలు, కొలతల శాఖ అధికారులు ఎక్కడ నిద్రపోతున్నారు, ఎలాంటి మత్తులో జోగుతున్నారో అంతు చిక్కని ప్రశ్న గా ఉందని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గతం లో ఈ శాఖ కు చెందిన అధికారులు అంటేనే వ్యాపారుల గుండెల్లో రైళ్ళు పరుగెత్తేవి. వారి రాకతో దుకాణాలు మూసేవారు. కానీ ప్రస్తుతం కథ అడ్డం తిరిగింది. ప్రస్తుతం మార్కెట్ లో జరిగే మోసాలపై సంభందిత అధికారుల పర్యవేక్షణ పూర్తి గా కొరవరడం మూలం గా వ్యాపారుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. నిత్యావసర సరుకుల ధరలు చుక్కలనంటుతున్న ఈ రోజుల్లో వ్యాపారుల మోసాలకు బలై ప్రజలు ఆర్ధికంగా తీవ్రంగా నష్టపోతున్నారు.

**నామమాత్రం గా దాడులు.......**

తూనికలు, కొలతల శాఖ అధికారుల దాడులు నామమాత్రం గానే ఉంటాయని, ఎప్పుడో ఒకసారి చుట్టపు చూపుగా వచ్చి తనిఖీ లు చేయడం తో పాటు గా చిన్న చిన్న కేసు లు నమోదు చేయడం సాధారణం గా మారింది. దాడులు చేసే సమయంలో దుకాణాలను తనిఖీ చేసి ఏదో వంక చూపుతూ కేసు లు నమోదు చేస్తామని బయపెట్టడం ఆ తరువాత దళారుల జోక్యం తో కేసు లను నీరు గార్చడం పరిపాటిగా మారిందని విమర్శలు ఉన్నాయి. తుకాల్లోను, కొలతలలోనూ మోసాలు చేసినా కూడా తమను అడిగే వారు లేరని వ్యాపారులు ఇష్టారాజ్యం గా వ్యవహరించడం పై విమర్శలు వెలువెత్తుతున్నాయి. వ్యాపారం చేసే మోసాలను గుర్తించినప్పటికీ మామూళ్ళ మత్తులో అధికారులు వ్యాపారులతో చేతులు కలుపుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**తూకం రాళ్లల్లోను మోసాలు......**

తూనికలు, కొలతల యంత్రాలతో వ్యాపారాలు చేసే వారు కచ్చితంగా ప్రతి ఏటా ఆ శాఖ నుంచి ఆయా పరికరాలు సక్రమంగా ఉన్నట్లు స్టాంపింగ్ ఉండాలి. ఒకవేళ ఆ యంత్రాలలో లోపాలు ఉంటే సరిచేయించుకోవాలి. విక్రయించే వస్తువులపై బ్యాచ్ నెంబర్, గడువు, తయారు చేసే సంస్థ అడ్రెస్స్ ఎం. ఆర్. పి లు కూడా ఉండటం లేదనే విమర్శలోస్తున్నాయి. ఇలాంటి మోసాలు పై ద్రుష్టి పెట్టాలని వినియోగదారులు కోరుతున్నారు.

**తుకాల్లో జాగ్రత్త లు అవసరం.......**

బియ్యం వ్యాపారం లో కొందరు వ్యాపారస్తులు రాటుదేలి అమాయకులను మోసం చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. తక్కువ ధరకు ఇస్తున్నామని చెబుతూనే తుకాల్లో, నాణ్యత లో మోసాలకు పాల్పడుతున్నట్లు సమాచారం.ఇకపోతే పెట్రోలు బంక్ లలో పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. పెట్రోల్ బంక్ లలో జరిగే మోసానికి వాహనదారులు తీవ్రంగా మోసపోతున్నా కూడా అధికారులు చోద్యం చూస్తున్నారు. పెట్రోల్ బంక్ లలో పెట్రోల్, డీజిల్ తక్కువ పోస్తున్నారని గగ్గోలు పెడుతున్న కనీసం అటు వైపు వెళ్లి తనిఖీ లు చేసే పరిస్థితి కూడా లేదని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న కిరాణా దుకాణం మొదలు కొని ఐరన్ షాప్ వరకు తుకాల్లో మోసాలు జరుగుతున్నప్పటికీ మోసాలను అరికట్టి వినియోగదారులకు అండగా నిలవాల్సిన సంభంధిత అధికారులు అటు వైపు కన్నెత్తి చూడకపోవడం తో ఆందోళన వ్యక్తమౌతుంది. తూకల్లో, కొలతల్లో జరిగే మోసాలు పై ఎవరికీ పిర్యాదు చేయాలో తెలియడం లేదని, మోసాలపై వినియోగదారులకు అవగాహన కల్పించి తూనికలు, కొలతల్లో జరిగే మోసాలను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# విస్తృతంగా పోలీసుల తనిఖీలు

## - 79 బైకులు, ఆటో స్వాధీనం

## -జిల్లా ఎస్పీ హాఫీజ్



**నెల్లూరు క్రైం, మేజర్ న్యూస్** జిల్లాలో పలు చోట్ల కార్డన్ సర్చ్ ఆపరేషన్ ను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. సర్చ్ లో సరైన పత్రాలు లేని 79 బైకులు, 1 ఆటో స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ హాఫీజ్ చెప్పారు. శాంతి భద్రతలను పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అణచి వేయడం తో పాటు దొంగతనాల నివారణకు చర్యలు చేపడుతున్నామన్నారు. పగలు , రాత్రి గస్తీలను ముమ్మరం చేసామని తెలిపారు. బుధవారం నగరంలోని చిన్నబజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో, అలాగే సంగం, సీతారామ పురం, ఇందుకూరుపేట, కలిగిరి, కందుకూరు రూరల్, ఉదయగిరి, వరికుంటపాడు, దుత్తలూరు స్టేషన్ పరిధిలలో కార్డన్ సర్చ్ నిర్వహించామన్నారు. సామాన్య ప్రజలలో ధైర్యం నింపుతూ పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచుతున్నామన్నారు.ప్రత్యేక కార్యాచరణ ద్వారా జిల్లాలో హింసాత్మక చర్యలు అరికట్టుటకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీల్లో సీఐలు, ఎస్ఐ లు, సిబ్బందితోపాటు స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు .

# బెల్ట్ షాపుల జోరు.... కమీషన్ల హోరు

## -దుకాణాలే రహస్య కేంద్రాలు

## -నిజంగా అధికారులకు తెలియదా...?



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** వివిధ దుకాణాలే అడ్డాగా మద్యం బెల్టు షాపుల దందా మూడు బాటిల్లు... 30 రూపాయలు లకు పైగా కమిషన్లు అన్నచందంగా యదేచ్ఛగా సాగుతోంది. అనంతసాగరం మండలంలో లోని ప్రతి పంచాయతీ గ్రామాల్లో బెల్ట్ షాపుల జోరు కొనసాగుతోంది అన్న చర్చ సాగుతోంది. మండలంలో స్వచ్ఛమైన మంచినీరు దొరకని గ్రామం లేదేమో గాని బ్లాక్ లో మద్యం దొరకని బెల్టు షాపు లేదు అనడంలో అతిశక్తి కాదు అన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో స్టాకు లేకున్నా, మద్యం అయిపోయిన, కావలసిన బ్రాండ్ ఉందా బాసు అంటే ఇదిగో షురూ అంటూ బెల్ట్ బహిరంగ అమ్మకాలు చేస్తున్నాయి అన్న

మిగతా 2లో

# కౌంటింగ్ ఏజంట్లకు ఐ.డి కార్డులు మంజూరు చేసిన ఆర్.ఓ



**నెల్లూరు కార్పొరేషన్( మేజర్ న్యూస్)** సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా జూన్ నెల 4వ తేదీన జరగనున్న కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొనే ఏజెంట్లకు 117 - నెల్లూరు సిటీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.ఎస్., ఐ.డి కార్డులను అందజేశారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం కౌంటింగ్ ఏజెంట్లకు సంబంధించిన పత్రాలను స్క్రూటినీ చేశారు. కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి ప్రత్యక్షంగా పాల్గొని ఏజెంట్లకు సంబంధించిన వివిధ ధృవీకరణ పత్రాలను పరిశీలించారు. అనంతరం ఆర్.ఓ మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియ జరగనున్న ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలకు ఏజెంట్లు అందరూ నిర్దేశించిన సమయానికి హాజరు అవ్వాలని, ఐ.డి కార్డులను తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్.ఓ. శర్మద, దేవి కుమారి, వేంకటేశ్వర రావు పాల్గొన్నారు.

# వైభవంగా ధ్వజారోహణ



**బుచ్చిరెడ్డిపాలెం (మేజర్ న్యూస్)** మండలంలోని జొన్నవాడ గ్రామంలో వెలసియున్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి శ్రీవార్ల వార్షిక బ్రహ్మోత్సవములు సందర్భముగా

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
గురువారం 30మే 2024

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## వైభవంగా ధ్వజారోహణ



రెండవ రోజు బుధవారం ఉదయం ధ్వజారోహణ కార్యక్రమమును ముక్కోటి దేవతలను అహ్వానిస్తూ ఆలయ అర్చకులు అత్యంత వైభవముగా నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా త్రాగునీరు, ఉచిత ప్రసాద వితరణ, పందిర్లు, అన్నప్రసాదం, దర్శన క్యూ లైన్ తదితర ఏర్పాట్లు దేవస్థాన సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ విరుపావర్ఝుల గిరికృష్ణ పర్యవేక్షించారు. ధ్వజారోహణ కార్యక్రమమునకు ఉభయకర్తగా పాటూరు వాస్తవ్యులు శ్రీ వుక్యం శివకుమార్ మరియు వారి కుటుంబ సభ్యులు ఉభయకర్త లుగా వ్యవహరించారు ఈ సందర్భముగా ముందుగా గణపతి పూజ, స్వస్తి వాచనం, దేవతా ఆహ్వానం, భేరీ పూజ, ధ్వజపటమునకు ఆవాహన పూజ, ఇంద్రాది అష్ట దిక్పాలక ఆవాహన పూజ, ధ్వజమునకు సంప్రోక్షణ, వేదమంత్రములతో ధ్వజారోహణ, మంగళహారతి, మంత్రపుష్పం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ స్వామి వారి ధ్వజస్థంబం నందు నంది, త్రిశూలం, డమరుక గురు ఏర్పరిచి దర్భసూత్రం(త్రాడు) తో ధ్వజారోహణ కార్యక్రమము నిర్వహించారు అలాగే అమ్మవారి ధ్వజస్థంబం నందు సింహం, త్రిశూలం గుర్తులను ఏర్పరచి ధ్వజపటము తోటి ధ్వజారోహణ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమములో దేవతా స్వరూపముగా బలిముద్దలను (కొడిముద్ద) నివేదించారు. విశేష సంఖ్యలో మహిళలు పాల్గొని సంతాన భాగ్యం కోసం కొడిముద్దలను భక్తి శ్రద్దలతో స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ విరుపావర్ఝుల గిరికృష్ణ, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## జూన్ 3 నుండి శ్రీ తల్పగిరి రంగనాథ దేవస్థానం నందు వసంతోత్సవం

**నెల్లూరు రూరల్( మేజర్ న్యూస్)** నెల్లూరు నగరంలోని రంగనాయకులు పెట్టరా వెలిసియున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి దేవస్థానం నందు జూన్ మూడవ తేదీ నుండి 5వ తేదీ వరకు వసంతోత్సవ నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో ఆర్వభూమి వెంకట శ్రీనివాసరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు మూడవ తేదీ సాయంత్రం ఐదు గంటలకు స్వామివారికి అభిషేకం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ 4వ తేదీ సాయంత్రం 6 గంటలకు పుష్పాలంకరణ 5వ తేదీ రాత్రి 8:30కు అభిషేకం భక్తులకు తీర్థప్రసాద విచారణ ప్రవచన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు హత్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి స్వామి కృపకు పాత్రులు కావాల్సిందిగా ఈవో తెలిపారు

### రవాణశాఖలో జూన్ 1 నుంచి కొత్త రూల్స్

### మైనర్లు పట్టుబడితే 25,000 జరిమానా..



**నెల్లూరు (మేజర్ న్యూస్)**జూన్ 1 నుంచి కొత్త ట్రాఫిక్ నిబంధనలు అమల్లోకి రానుండగా, భారీగా జరిమానాలు విధించనున్నారు. అతివేగంతో వాహనం నడుపుతూ పట్టుబడితే రూ. 1000 నుంచి రూ. 2000వరకు జరిమానా కట్టాల్సి ఉంటుంది. లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే రూ. 500 జరిమానా వేస్తారు. మైనర్ వాహనం నడిపితే రూ. 25వేలు ఫైన్ వేస్తారు. దాంతో పాటు మైనర్కి 25 ఏళ్ల వయసు వచ్చే వరకు డ్రైవింగ్ లైసెన్స్ పొందకుండా ఆంక్షలు విధిస్తారు.

# బెల్ట్ షాపుల జోరు.... కమీషన్లు హోరు

ఆరోపణలు ఉన్నాయి. షాపులో దొరికే మద్యం బాటిల్లు రేటు పైన 20రూపాయలు నుంచి 50 రూపాయల వరకు, డిమాండ్ పెరిగితే 100 రూపాయలు అదనంగా పెంచి అమ్మేస్తున్నారు అన్న అభియోగాలు బాహాటంగా వినవస్తున్నాయి. రాత్రి పూటుగా మద్యం సేవించి ఉదయం లేవగానే హ్యాంగ్ ఓవర్ తో బాధపడేవారు ఎంత రేటు అయినా వెచ్చించడానికి అయినా వెనుకాడడం లేదు. అలాంటి వారిని బాగా ఆకర్షించేందుకు కొందరు దుకాణ యజమానులు వారిని రెగ్యులర్ కస్టమర్ ప్రాతిపదికన పరిగణించి మరికొంత రేటు పెంచి అప్పుకు మద్యం కూడా ఇస్తున్నారు. అనంతసాగరం, సోమశిల లో పదికి పైగా బెల్ట్ షాపులు ఉన్నాయి అన్న అభిప్రాయం నేపథ్యంలో ఈ దందా ఏ స్థాయిలో సాగుతుందో ఇట్టే అర్థం కావచ్చు. ఒక్కో వ్యక్తికి కేవలం మూడు బాటిల్లే నిబంధనల ప్రకారం ఇస్తుంటారు. అయితే బెల్టు షాపులకు ఆ స్థాయిలో మద్యం ఎలా చేరుతుంది అన్న విషయంపై సర్వత్ర ఆసక్తి నెలకొంది. తమ బంధువులు, స్నేహితులు, కాస్త ముఖ పరిచయం ఉన్నవారితో మద్యాన్ని బెల్టు యజమానులు భారీగా సేకరిస్తున్నారు. లేక మద్యం షాపుల సిబ్బంది వారికి ప్రత్యేక మార్గం, పద్ధతుల ద్వారా ఒక్కో బాటిల్ పై ఎంతో కొంత కమిషన్ కు కక్కుర్తి పడి వ్యాపారానికి సహకరిస్తున్నారా అన్న అనుమానం వ్యక్తం అవుతుంది. ఇక మరో నాలుగు రోజుల్లో ఎన్నికల కౌంటింగ్ జరగనున్నది. ఎన్నికల నిబంధన, నియమావళి లో భాగంగా కౌంటింగ్ తేదీకి ముందు మూడు రోజులు మద్యం షాపులను క్లోజ్ చేస్తున్న నేపథ్యంలో మరింతగా బెల్ట్ షాపులు మద్యాన్ని సేకరించే పనిలో పడ్డారు అన్న అనుమానం రేగుతోంది. వీటిపై ఉక్కుపాధం మోపాల్సిన ఆయా శాఖల అధికారులు బెల్ట్ షాపులు ఎక్కడ ఉన్నాయో చెప్పండి అని అనడం కోపంతో ఊగిపోవడం విడ్డూరంగా ఉన్నదని, రాత్రివేళ ఆ షాపుల వద్దకు వెళ్లి వస్తున్న తీరు వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో చెప్పాలని సర్వత్ర విమర్శలు చేస్తున్నారు. ఎన్నికల పోలింగ్ రోజున రాష్ట్రవ్యాప్తంగా జరిగిన భయానక సంఘర్షణల నేపథ్యంలో అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఉండాలంటే మద్యం అందుబాటులో లేకుండా చూడాలని మహిళలు సర్వత్ర కోరుతున్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు



**నెల్లూరు రూరల్( మేజర్ న్యూస్)** జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ మొదటి సంవత్సరం ఫిజిక్స్ ఎకనామిక్స్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా నిర్వహించారు మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 9,288 మంది విద్యార్థులకు గాను 8,766 మంది విద్యార్థులు హాజరైనారు ఒకేషనల్ విద్యార్థులు 232 మంది గాను రెండు 224 మంది విద్యార్థులు హాజరైనారు మధ్యాహ్నం రెండవ సంవత్సరం ఫిజిక్స్ ఎకనామిక్స్ పరీక్షలు నిర్వహించగా రెండవ సంవత్సర జనరల్ విద్యార్థులు 2, 164 మందికి గాను 2,509 మంది విద్యార్థులు హాజరైనారని అధికారులు తెలిపారు బుధవారం జరిగిన పరీక్షల్లో ఆర్ఐఓ 5 కేంద్రాలను కేంద్రాలను స్క్వాడ్ 33 కేంద్రాలను మొత్తం 42 కేంద్రాలను పరీక్షించడం జరిగిందని ఆర్ఐఓ శ్రీనివాసరావు తెలిపారు

## క్రియాశీలకంగా పనిచేసిన మాజీ మేయర్ భానుశ్రీ

**- మూడు డివిజన్లలో టీడీపీకి మెజార్టీ ఖాయం**



**నెల్లూరు (మేజర్ న్యూస్)**నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని 37, 38, 41వ డివిజన్లో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసి ఆ డివిజన్లలో సుమారు మూడు వేలకు పైగా మెజార్టీ తీసుకువచ్చే బృహత్తర ప్రణాళికలో మాజీ మేయర్ నందిమండలం భాను శ్రీ విజయవంతమయ్యారనే చెప్పవచ్చు. సార్వత్రిక ఎన్నికల్లో ఆమె అత్యంత కీలకంగా పలు డివిజన్లో టిడిపి కోసం పనిచేశారు. జూన్ 4న వెలువడే ఫలితాల్లో ఈ మూడు డివిజన్లో మెజారిటీ ఖాయమని టిడిపి శ్రేణులు భావిస్తున్నాయి. జూన్ 4న వెలువడే ఫలితాల్లో ఈ మూడు డివిజన్లో మెజారిటీ చూసి ప్రతి ఒక్కరు ఆశ్చర్యపోయే పరిస్థితి. ప్రతి ఒక్కరిని సమన్వయం చేసుకుంటూ ఈ మూడు డివిజన్లో టిడిపి శ్రేణులు పనిచేశాయి.

## ప్రతి ఒక్కరికి స్ఫూర్తి కామ్రేడ్ జక్కా వెంకయ్య...!



**నెల్లూరు (మేజర్ న్యూస్)**నెల్లూరు జిల్లాలో అనేక పోరాటాలకు నాయకత్వం వహించిన కామ్రేడ్ జక్కా వెంకయ్య మనందరికీ స్ఫూర్తి దాయకంగా నిలిచిపోయారనిమాజీ రాజ్యసభ సభ్యులు పెనుమల్లి మధు,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు లు పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో జక్కా వెంకయ్య ఆరోవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించారు. నెల్లూరు జిల్లా నాయకులో విలక్షణుడు మార్క్సిస్టు పార్టీ నేత కామ్రేడ్ జక్కా వెంకయ్య ఎన్నో పోరాటాల్లో ఆరితేరిన యోధుడు జిల్లాలో బుడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఏ కష్టం మొచ్చినా నేను ఉన్నానని అండగా నిలిచే కామ్రేడ్ జక్కా వెంకయ్య బుచ్చిరెడ్డిపాలెం మండలంలో దామరమడుగు గ్రామంలో జన్మించిన ఆయన డాక్టర్ దశదరామిరెడ్డి, డాక్టర్ జెట్టి శేషారెడ్డి పరిచయంతో కమ్యూనిస్టు పార్టీ పట్ల ఆకర్షితుడై ఆ ఉద్యమంలోకి వచ్చారని తెలిపారు. 1947లో పార్టీపై ప్రభుత్వ నిషేధం విధించిన సమయంలో ఆయన పలువురు నాయకులకు షెల్టర్ ఇచ్చారని తెలిపారు. 1950 సంవత్సరంలో మొదటిసారిగా అయిన కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకున్నారని తెలిపారు. దామరమడుగు శాఖ కార్యదర్శి, కోవూరు తాలుకా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. 1965లో కమ్యూనిస్టు పార్టీ హింసను ప్రేరేపిస్తుదన్న నెపంతో ఆయనను 17 నెలల పాటు జైల్లో వేశారన్నారు. ఆయన భూమి లేని పేదల కోసం అనేక పోరాటాలు నిర్వహించి వేలాది ఎకరాలను వ్యవసాయ కార్మికులకు పంచిపెట్టారన్నారు. దళితులు , గిరిజనులు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆయన కృషి చేశారని ఆయన తెలియజేశారు. ఆయనను నేటి యువత ఆదర్శంగా తీసుకుని ఎదగాలని స్ఫూర్తినిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కామ్రేడ్ మూలం రమేష్ మరియు నెల్లూరు జిల్లా సిపిఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూన్ 2వ తేదీ రాష్ట్రస్థాయి ఉచిత మోడల్ లా- సెట్ పరీక్ష

**నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ బీసీ అడ్వకేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూన్ రెండవ తేదీ రాష్ట్రస్థాయి ఉచిత మోడల్ లాస్ట్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ పిసి అడ్వకేట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి నక్కల నాగరాజ్ యాదవ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ సీనయ్య సాగర్ లు బుధవారంఒక ప్రకటన లో తెలిపారు బుజ్జి తమ్ముడు పరీక్ష కేంద్రాల రాష్ట్రవ్యాప్తంగా గుంటూరు, శ్రీకాకుళం నెల్లూరు తిరుపతి కర్నూలు అనంతపురం పట్టణంలో ఉదయం 10 గంటల నుండి 11:30 కు జరుగుతుందని నెల్లూరులో లిటిల్ బర్డ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఈ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు మరిన్ని వివరాలకు 9989850670, 9110730988 నెంబర్లు సంప్రదించాలని వారు తెలిపారు

# కోవూరు నియోజకవర్గం

## శ్రీ చాముండేశ్వరి అమ్మవారి బ్రహ్మోత్సవాలకు అధికారుల సమావేశం.

### -జూన్ నెల 21వ తారీకు కళ్యాణోత్సవం, 23న రథోత్సవం, 24న తెప్పోత్సవం కార్యక్రమాలు.



**(సూర్య మేజర్ న్యూస్ ఇందుకూరుపేట మండలం)**నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట గంగపట్నం గ్రామంలో వెలసి ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ చాముండేశ్వరి అమ్మవారి బ్రహ్మోత్సవాలకు దేవస్థానం కార్య నిర్వహణ అధికారి బండి శాంతయ్య ఆధ్వర్యంలో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని బ్రహ్మోత్సవాలకు భక్తులకు ఎటువంటి ఆటంకం లేకుండా సజావుగా సాగేటట్లు సమావేశంలో చర్చించారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం, జంగిల్ క్లియరెన్స్, కరెంటు సమస్యలపై గ్రామస్థులు అధికారులుతో చర్చించారు.శ్రీ చాముండేశ్వరి బ్రహ్మోత్సవాలలో జూన్ 21న కళ్యాణం, 23న రథోత్సవం, 24న తెప్పోత్సవం ముఖ్యమైన కార్యక్రమాలుగా తెలియజేశారు. ఈ బ్రహ్మోత్సవాలలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపా కటాక్షాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట మండలం డిప్యూటీ తాసిల్దార్ , ఈవోపీఆర్డి వసుంధర, పంచాయతీరాజ్ డి ఈ సుధాకర్ రెడ్డి, ఆంజనేయులు రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాల, గ్రామస్తులు జనార్దన్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, ఫణిందర్ నాయుడు, సుబ్రహ్మణ్యం, సిబ్బంది శరత్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానంతో మానసిక ధారుఢ్యం




**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్ :-**ధ్యానంతో మానసిక ధారుఢ్యం, ప్రశాంతత, సమస్య-పరిష్కార శక్తి లభిస్తాయని గ్రంథాలయ అధికారిణి కే.మంజులత అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం శాఖా గ్రంథాలయంలో బుధవారం వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులచే ధ్యానం చేయించి, ఉపయోగాలపై అవగాహన కలగజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల స్థాయి నుండి ధ్యానం చేయడం వలన జ్ఞాపకశక్తి, ధారణ, ఏకాగ్రత అలవడి చక్కగా చదువుకుంటారన్నారు. పిల్లలు సన్మార్గంలో పయనించి ఎటువంటి దురలవాట్లకు లోను కాకుండా ధ్యానం ఔషదమన్నారు. ప్రతిరోజు 20 నిమిషాల పాటు పిల్లలచే ధ్యానం చేయించడం వలన భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్ కుమార్, గ్రంధపాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విలక్షణ కమ్యూనిస్టు కామ్రేడ్ జక్కా వెంకయ్య



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్ :-** నెల్లూరు జిల్లా నాయకులలో విలక్షణుడు మార్క్సిస్టు పార్టీ నేత కామ్రేడ్ జక్కా వెంకయ్య ఎన్నో పోరాటాల్లో ఆరితేరిన యోధుడు జిల్లాలో బుడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఏ కష్టం మొచ్చినా నేను నుండానని అండగా నిలిచే ఎర్ర సూర్యుడు కామ్రేడ్ జక్కా వెంకయ్య అని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ముత్యాల గుర్నాధం అన్నారు. బుధవారం సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆయన ఆరో వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుచ్చిరెడ్డిపాలెం మండలంలో దామరమడుగు గ్రామంలో జన్మించిన ఆయన డాక్టర్ దశదరామిరెడ్డి, డాక్టర్ జెట్టి శేషారెడ్డి పరిచయంతో కమ్యూనిస్టు పార్టీ పట్ల ఆకర్షితుడై ఆ ఉద్యమంలోకి వచ్చారని తెలిపారు. 1947లో పార్టీపై ప్రభుత్వ నిషేధం విధించిన సమయంలో ఆయన పలువురు నాయకులకు షెల్టర్ ఇచ్చారని తెలిపారు. 1950 సంవత్సరంలో మొదటిసారిగా అయిన కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకున్నారని తెలిపారు. దామరమడుగు శాఖ కార్యదర్శి, కోవూరు తాలుకా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. 1965లో కమ్యూనిస్టు పార్టీ హింసను ప్రేరేపింస్తుదన్న నెపంతో ఆయనను 17 నెలల పాటు జైల్లో వేశారన్నారు. ఆయన భూమి లేని పేదల కోసం అనేక పోరాటాలు నిర్వహించి వేలాది ఎకరాలను వ్యవసాయ కార్మికులు పంచిపెట్టారన్నారు. దళితులు , గిరిజనులు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆయన కృషి చేసారు. ఆయనను నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని ఎదగాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక బస్టాండ్ సెంటర్ లో సీఐటీయూ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. మజ్జిగ చలివేంద్రాన్ని మండల కార్యదర్శి చల్ల కోలుసు మల్లికార్జున ప్రారంభించారు.

ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు చల్ల కొలుసు మల్లికార్జున, పోతంశెట్టి శ్రీనివాసులు, జానీ భాష, మునీర్ అహ్మద్, మొలతాటి శ్రీనివాసులు, ఖాదర్ భాషా, దత్త శ్రీ కోటయ్య, పులిమల్లయ్య, ప్రభాకర్, కొమ్మి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# బసవరాజుపాలెంలో రికార్డ్‌డ్యాన్స్

### -అడ్డుకున్న పోలీస్

### -పోలీసులను అటకాయించిన గ్రామస్థులు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం బసవరాజుపాళెంలో మంగళవారం రాత్రి పోలేరమ్మ తిరునాళ్ళ సందర్భంగా రికార్డ్‌డ్యాన్స్ ఏర్పాటు చేయగా సమాచారం అందుకున్న స్థానిక సిఐ జి.వేణు, ఎస్‌ఐ ముత్యాలరావులు తమ సిబ్బందితోవెళ్ళి అడుకోగా పలువురు గ్రామస్థులు వారినే అటకాయించి వారిపట్ల దురుసుగా వ్యవహరించి వారి విధులకు ఆటంకం కల్గించారు. ఈవిషయమై బుధవారం ఆత్మకూరులో డిఎస్‌పి ఎన్.కోటారెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సందర్భంగా 30పోలీస్‌యాక్ట్ అమలులో ఉందని, సాధారణంగా పాటకచేరిలు, రికార్డ్‌డ్యాన్స్‌ల ప్రదర్శనలపట్ల ఆంక్షలున్నాయని, బసవరాజుపాళెంలో తిరునాళ్ళలో పాటకచేరి ఏర్పాటుకు అనుమతికోరగా తాము తిరస్కరించామని పేర్కొన్నారు. అయినా వారు మంగళవారం నెల్లూరు స్వప్నఈవెంట్స్‌వారిచే డ్యాన్స్‌ప్రోగ్రామ్ ఏర్పాటు చేశారని, సమాచారం అందుకున్న తమ సిఐ వేణు, ఎస్‌ఐ ముత్యాలరావులు సిబ్బందితో వెళ్ళి అడ్డుకునే యత్నం చేశారన్నారు. ఆసమయంలో ఉత్సవనిర్వాహకులు వెంకటేశ్వర్లు మరికొందరు పోలీసులను అటకాయించడంతోపాటు విధులకు ఆటంకం కల్గించారని, కానిస్టేబుల్‌ను నెట్టివేశారని డిఎస్‌పి పేర్కొన్నారు. ఈవిషయమై నిర్వహకులు వెంకటేశ్వర్లు, మరికొందరు, స్వప్నఈవెంట్స్‌వారిపై కేసు నమోదు చేశామని, తగు చర్యలు తీసుకుంటామని, విచారణానంతరం ఈసంఘటనలో బాధులైనవారందరిని గుర్తించి చర్యలు తీసుకుంటామని డిఎస్‌పి కోటారెడ్డి వివరించారు.



**మురుగుళ్ళలో వ్యక్తిపై దాడి**

మండలంలోని మురుగుళ్ళలో మంగళవారం ప్రదీప్‌అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన శ్రీకాంత్ రాయితో దాడిచేసి గాయపరిచాడని, కేసు నమోదు చేశామని డిఎస్‌పి కోటారెడ్డి తెలిపారు. ఈ విషయమై రాజకీయంగా జరిగిందని, శ్రీకాంత్ తెలుగుదేశం అని, ప్రదీప్ వైసిపి అని ప్రచారం జరుగుతుందని, కానీ ఈగొడవకు కారణం రాజకీయం కాదని, వారిరువురు ఒకే సామాజికవర్గానికి చెందిన వారు, స్నేహితులని, మద్యం సేవిస్తుంటారని, శ్రీకాంత్‌కు ప్రదీప్ 50వేల రూపాయల బాకీ ఉండగా అడిగిన నేపద్యంలో ఇరువురిమద్య వివాదం రేగి శ్రీకాంత్ రాయితో ప్రదీప్‌ను కొట్టాడని , కేసు నమోదుచేశామని డిఎస్‌పి వివరించారు. ఈసమావేశంలో స్థానిక సిఐ జి.వేణు పాల్గొన్నారు.

# కౌంటింగ్ ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్





**నెల్లూరు, (మేజర్ న్యూస్)** సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో చేపడుతున్న ఏర్పాట్లను అధికారులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ పరిశీలించారు. రోజువారీ తనిఖీల్లో భాగంగా బుధవారం సాయంత్రం కనుపర్తిపాడులోని ప్రియదర్శిని కళాశాలలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ లను కలెక్టర్ పరిశీలించారు. స్ట్రాంగ్ రూములను పరిశీలించుకునేందుకు వచ్చిన ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఒక రాజకీయ పార్టీ ప్రతినిధితో కలిసి ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గ ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను కలెక్టర్ పరిశీలించారు. స్ట్రాంగ్ రూములను పర్యవేక్షిస్తున్న కంట్రోల్ రూమ్ ను పరిశీలించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు పరిశీలించుకునేందుకు సీసీటీవీ లతో ఏర్పాటుచేసిన రూమ్ ను సందర్శించారు. తొలుత కౌంటింగ్ కేంద్రంలో చేపడుతున్న కౌంటింగ్ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కౌంటింగ్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లను ఎటువంటి లోటుపాట్లు లేకుండా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట నెల్లూరు సిటీ, కోవూరు, కందుకూరు రిటర్నింగ్ అధికారులు వికాస్, సేదు మాధవన్, విద్యాధరి, మున్సిపల్ అధికారులు ఉన్నారు.

# ఆత్మకూరులో మేకపాటి గెలుపు ఖాయం

### వైసిపి జిల్లా ఐటి విభాగ అధ్యక్షులు కొప్పోలు

**మర్రిపాడు మేజర్ న్యూస్:** రాబోయే ఎన్నికల ఫలితాల్లో ఆత్మకూరు నియోజకవర్గ వైసిపి అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి గెలుపు ఖాయమని జిల్లా వైసీపీ ఐటీ విభాగ అధ్యక్షులు కొప్పోలు వెంకటేశ్వర్లు నాయుడు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి మరణాంతరం నియోజకవర్గ శాసనసభ్యులుగా పని చేసిన విక్రంరెడ్డిని ప్రజలు ఎంతగానో సార్వత్రిక ఎన్నికల్లో ఆదరించారన్నారు. అందుకు కారణం ఆయన చేసినటువంటి సేవలను గుర్తు చేసుకుంటూ మరోపక్క ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసినటువంటి సంక్షేమ పథకాలను మనసులో పెట్టుకొని ఆశీర్వదించారన్నారు. అందువలన నియోజకవర్గంలో దాదాపు 30 వేల మెజార్టీతో గెలుపొందుతారని పేర్కొన్నారు. అలాగే నెల్లూరు వైసీపీ పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి లక్ష ఓట్లకు పైగా మెజార్టీతో గెలిపించాలన్నారు. దీంతోపాటుగా మర్రిపాడు మండల అభివృద్ధికి మేకపాటి విక్రం రెడ్డి ఎంతగానో కృషి చేశారన్నారు. సీసీ రోడ్లు చెరువుల మరమ్మత్తులు త్రాగునీటి వసతి పలు ప్రాంతాల్లో వ్యవసాయ బోర్లు ఇలా ఎంతగానో



గ్రామాలకు ప్రజలకు ఉపయోగపడిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. అందువలన ఆత్మకూరులో మేకపాటి విక్రమ్ రెడ్డి గెలుపు ఖాయమని తేల్చి చెప్పారు.

# ఓట్లలెక్కింపులో ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఓట్లలెక్కంపు కార్యక్రమంలో ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని, నియమావళి పాటించాలని ఆత్మకూరు మండల తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, తెలుగుదేశం నేత, నియోజకవర్గ టిడిపి అభ్యర్థి, మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కుమార్తె ఆనం కైవల్యారెడ్డిలు కోరారు. ఈనెల13వతేదీన సార్వత్రిక ఎన్నికల నిర్వహించిన విషయం, జూన్4వతేదీన నెల్లూరులోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజిలో ఓట్ల లెక్కింపు జరుగనున్న విషయం తెల్సిందే. బుధవారం ఆత్మకూరు పట్టణంలోని తెలుగుదేశం కార్యాలయంలో ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు టిడిపి ఓట్లకౌంటింగ్ ఏజెంట్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం ఏజెంట్లుఎన్నికల కమీషన్ నియమావళి తుచ తప్పక పాటించాలని వారు సూచించారు. ఓట్లలెక్కింపు సమయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని, ఓట్లను అందరూ గమనించాలని, సక్రమంగా, సజావుగా ఓట్లలెక్కింపు జరిగేలా చూడాలని, అధికారులకు సహకరించాలని, ఏదేని తప్పిదాలు, పొరపాట్లు ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సరిచేయించాలని వారు ఏజెంట్లకు సూచించారు. ఈకార్యక్రమంలో మండల తెలుగుదేశం అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కరరెడ్డి, మర్రిపాడు టిడిపి అధ్యక్షుడు ఆరికట్ల జనార్ధన్‌నాయుడు, టిడిపి నాయకులు మద్దినేని నారాయణ, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, కిలారి సుబ్రహ్మణ్యంనాయుడు,గోనుగుంట రాంబాబు, తలచీరు బాబునాయుడు, కాపా వెంకటసుబ్బయ్య, దాసరి మధుసూధనరావు, నలిశెట్టి రవికుమార్, కొత్తపల్లి రమేష్, తోడేటి వెంకటయ్య, తోడేటి పెంచలయ్య, దాసరి బాలకృష్ణ, గోరీ షబ్బీర్, టిడిపి కౌంటింగ్ ఏజెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపాడులో వెంకయ్య వర్ధంతి వేడుకలు

**మర్రిపాడు మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మర్రిపాడు పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో బుధవారం కామ్రేడ్ జక్కా వెంకయ్య ఆరవ వర్ధంతి వేడుకలు సిపిఎం నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసినటువంటి సేవలను కొనియాడారు. రెండుసార్లు శాసనసభ్యులుగా పని చేసిన జక్క వెంకయ్య ప్రజలకు ఎంతగానో ఉపయోగపడినప్పటికీ సిపిఎం పార్టీలో అత్యంత నియమ నిబంధనలతో ప్రతి ఒక్క ప్రజానీకానికి అనుకూలంగా ఉంటూ ముందుకు సాగిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఆంధ్రప్రదేశ్ జిల్లా రైతు సంఘం నాయకులు మూలివెంగయ్య బత్తల రత్నయ్య షేక్ ఇమామ్ ఖాసిం శ్యామలమ్మ ప్రమీల సూర్యనారాయణ సిపిఎంనాయకులుకార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# ప్రాజెక్టు వద్ద వృద్ధురాలి మృతదేహం లభ్యం

## వివిధ కోణాల్లో దర్యాప్తు

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** సోమశిల ప్రాజెక్టు ముంగిట సోమేశ్వర ఆలయ సమీపానగల వంతెన క్రింద బుధవారం సాయంత్రం ఓ వృద్ధురాలి మృతదేహం పెన్నా నీటిపై తేలి ఆడుతూ కనిపించింది. సమాచారం అందుకున్న సోమశిల ఎస్ఐ వి సుబ్బారావు స్థానిక జాలర్ల సహాయంతో వృద్ధురాలి మృతదేహాన్ని వెలికి తీశారు. మృతురాలి వద్ద గల ఆధార్ కార్డు సహాయంతో ఆమె వివరాలు సేకరించారు. వివరాల్లోకెళితే కడప జిల్లా నరసాపురం మండలం, బాలరాజు పల్లి గ్రామానికి చెందిన పంగా. అంకన గారి చిన్నమ్మ (74) గా గుర్తించారు. పెంచలకోన తిరునాళ్లకు వచ్చిన వృద్ధురాలు పెన్నా నదిలో స్నానానికి అంటూ దిగి అదుపుతప్పి పడి మృతి చెంది ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. లేక ఆత్మహత్య చేసుకుని



ఉంటుందా అన్న కోణంలో కూడా దర్యాప్తు చేపట్టారు. నీటిపై తేలిన నేపథ్యంలో ప్రమాదం జరిగి నేటికీ మూడు రోజులు అయ్యి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. దీనిపై ఎస్సై సుబ్బారావును వివరణ కోరగా మృతదేహాన్ని వెలికి తీశామని బంధువులకు సమాచారం అందించామని వారు వచ్చాక కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించి పోస్టుమార్టంకు తరలిస్తామని తెలిపారు.

# ఆత్మకూరు నియోజకవర్గం

### విద్యార్ధులకు బహుమతులు ప్రధానం






**సంగం..మేజర్ న్యూస్:** స్థానిక జెడ్పీ హై స్కూల్ లో పదో తరగతి ఫలితాలలో మండల స్థాయిలో ప్రతిభావంతులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం నాయకులువిద్యార్ధులకు బహుమతులు ప్రధానం చేసిన అపాస్ జిల్లా అధ్యక్షులు రాజగోపాల్, ఎంఈఓ లు జానకీ రామ్,మల్లయ్య,ప్రధానోపాధ్యాయులు

### సంగం లో స్పెషల్ పార్టీ పోలీస్ లతో మార్చ్ ఫాస్ట్ నిర్వహించిన సీఐ రవి నాయక్,ఎస్సై నాగార్జున రెడ్డి







**సంగం(మేజర్ న్యూస్):** సంగం లో సీఐ రవి నాయక్,ఎస్సై నాగార్జున రెడ్డి స్పెషల్ పార్టీ పోలీస్ లతో మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున పలు ప్రాంతాల లో ప్రజలకు అవగాహన కల్పించారు.కౌంటింగ్ నేపథ్యం లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.బాణా సంచాలు కాల్చిన,విక్రయించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.144 సెక్షన్ ,పోలీస్ యాక్ట్ 30 అమల్లో ఉందని గుంపులు గుంపులుగా తిరగకుండా ప్రజలు పోలీస్ లకు సహకరించాలని సూచించారు.అదేవిధంగా చెన్నవరప్పాడు గ్రామం లో కార్డన్ సర్చ్ నిర్వహించి..ఎటువంటి పత్రాలు లేకుండా ఉన్న మూడు బైకు లను స్వాదీనం చేసుకున్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 30మే 2024

# ఉదయగిరి నియోజకవర్గం

## మధ్యాహ్న భోజన నిర్వాహకులకుసమీక్ష సమావేశం



**ఉదయగిరి మేజర్ న్యూస్.**ఉదయగిరి మండలంలోని  69 ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి 2 శ్రీ తోట శ్రీనివాసులు బుధవారం మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించడమైనది. ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు మధ్యాహ్న భోజనము అందించడంలో ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం వారికి పోషకాలతో కూడిన పౌష్టిక ఆహారం అందించుట అని ప్రతి పాఠశాలలో పనిచేసే మధ్యాహ్నం భోజన కార్యనిర్వాహకులు మెనూ ప్రకారం రుచి సుచి కరముగా ప్రతిరోజు మెనూ ప్రకారం విద్యార్థుల సంఖ్యను బట్టి తగు మోతాదులో కందిపప్పు, నూనెలు మరియు కూరగాయలు  ఇతర వస్తువులు వేస్తూ రుచి రుచికరముగా భోజనము తయారు చేయాలని తెలియజేశారు. అంతేగాక మధ్యాహ్న భోజన మెనూ అనగా ప్రతిరోజు పిల్లలకు మనము ఏమేమి వండుతున్నాము ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు తెలియజేయాలని, పేరెంట్స్ కమిటీ సమావేశము, విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశముల నందు మధ్యాహ్న భోజన మెనూ తల్లిదండ్రులకు తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఆర్పీ లు చిన్న కృష్ణయ్య, ముబీనా, సిఆర్ ఎం టి లు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ జక్కా వెంకయ్య వర్ధంతి వేడుకలు



**ఉదయగిరిమేజర్ న్యూస్.**సీపీఐ పార్టీ జిల్లాసీనీయర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ జక్కా వెంకయ్య ఆ ర వ వర్ధంతి వేడుకలను బుధవారం ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈసంద ర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా జిల్లాకు ఎంతో సేవచేశాఉన్నారు. ఎన్నో ఉద్యమాలు చేపట్టి. పేద ప్రజలకు అండగా నిలచారన్నారు. ఎంతోమంది పేదలకు భూపంపిణీ చేశారన్నారు. ఆయన ప్రజల కోసం చేసిన త్యాగాలు, పో రాటాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల నాయకులు పరిదు రైతుసంఘం నాయకులుకాకు, వెంకటయ్య ఎంపీటీస్ సభ్యులు కాకు విజయమ్మపి వెంకటేశ్వర్లు, శ్యాంప్రసాద్,జి.రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల్లో ఆశాంతి కలిగిస్తే కఠిన చర్యలు. సీఐ గిరిబాబు



**ఉదయగిరి మేజర్ న్యూస్:–** జూన్ 4న వెలువడనున్న ఎన్నికల ఫలితాల సందర్భంగా మండలంలోని ప్రజలు అందరు ఎన్నికల నియమావళి పాటించి విజయోత్స ర్యాలీలు, బాణసంచా పేలుళ్లు నిర్వహించకుండా ఎన్నికల నియమాలు పాటించి గ్రామాల్లో అలజడులు శృ ష్టి స్తే కఠిన చర్యలు తప్పవని సీఐ గిరిబాబు ఏ ఆర్వో నెహ్రూ బాబు లు పేర్కొన్నారు. బుధవారం దాశరపల్లి, దుర్గం పల్లి లో ప్రజలకు అవగాహనా కల్పించారు  ఎలక్షన్ కౌంటింగ్‌కు సంబంధించి మండలం లో ఎలాంటి ఊరేగింపులు, విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎన్నికల కోడ్, సెక్షన్ 144 సీఆర్పీసీ, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున, ఏ ప్రాంతంలో కూడా నలుగురు కన్నా ఎక్కువ మంది ఒకచోట గుమికూడి ఉండరాదని, బహిరంగ సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించరాదన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు పెట్రోల్ బంక్‌లలో పెట్రోల్, డీజిల్‌లను వాహనాలలో మాత్రమే నింపాలని, విడిగా బాటిల్స్‌లో పొయ్యరాదని ఆదేశించారు. బాణసంచా కాల్చడానికి అనుమతి లేదని అన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలలో ఎవరైనా అనుమానంగా తిరిగినా, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన పోలీస్ వారికి వెంటనే సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. పోలీస్ వారికి సహకరించి, వారి ముందస్తు సూచనలు, సలహాలు పాటించాలని కోరారుఈ కార్యక్రమం లో ఏ ఎసై ఐ శ్రీనివాసులు సిబంది పాల్గొన్నారు.

# ఉదయగిరి ఎమ్మెల్యేగా కాకర్ల  విజయం తథ్యం

### జలదంకి మండల జనసేన

### అధికార ప్రతినిధి ఎస్.కె జానీ భాష



**జలదంకి, మేజర్ న్యూస్ :–**ఉదయగిరి ఎమ్మెల్యేగా టిడిపి అభ్యర్థి కాకర్ల సురేష్, నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ల విజయంతథ్యమని జలదంకి మండల జనసేన అధికార ప్రతినిధి ఎస్ కే జానీ భాష  తెలిపారు. బుధవారం జలదంకి లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో కూటమి అధికారం చేపట్టబోతోందని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని అన్నారు. ఎన్నికలలో కష్టపడి పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. జూన్ 4న జరగనున్న కౌంటింగ్‌లో కూటమి పార్టీకే సానుకూల ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు సీఎం కావడం తధ్యమన్నారు.

## విద్యుత్ మీటర్లకు జీయోట్యాగింగ్ చేయాలి

**ఉదయగిరిమేజర్ న్యూస్.**మండలంలోని 17 గ్రామ పంచాయితీల్లో మచాయితీ పరిధిలోవున్న విద్యుత్ మీటర్లను పంచాయితీ, సచివాలయ కార్యదర్శులు గుర్తించి జియోట్యాగింగ్ చేసి యాప్ లో ఆపేలోడ్ చేయాలని ఈవో పి ఆర్డి ఎన్. మల్లిఖార్జున పేర్కొన్నారు.ఆయన బుధవారం తనకార్యలయంలో విలేకర్లతో మాట్లాడుతూ పంచాయితీకి సంబంధించిన భవనాలు, మంచినీటి పథకాలు, వీ ది లైట్లు మీటర్లను గుర్తించి జియోట్యాగింగ్ చేసి యాప్లో అప్లోడ్ చేయాల్సి వుందన్నారు. చెల్లించిన విద్యుత్ బిల్లుల వివరాలనుకూడా పొందుపర్చా అన్నారు.  సచివాలయ పరిధిలోని ఎనర్జీ అసిస్టెంట్ల సహాయంతో మీటర్లను గుర్తించాలన్నారు. ఈ ప్రక్రియ రెండు రోజుల్లో పూర్తిచేయా అన్నారు.

## సమస్యాత్మక గ్రామాలలో అధికారుల పర్యటన



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలంలోని పలు సమస్యాత్మక గ్రామాలలో బుధవారం రెవెన్యూ అధికారులు పర్యటించారు. ఆత్మకూరు ఆర్డీవో ఆదేశాల ప్రకారం ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో సంఘర్షణలకు అవకాశం ఉండే గ్రామాల్లో  డిప్యూటీ తాసిల్దార్ గిరీష్, ఆర్ ఐ రమేష్ బాబు పర్యటన చేశారు. కౌంటింగ్ నాడు ఎటువంటి ఉద్వేగాలకు, కవింపు చర్యలకు, ఘర్షణలకు తావు లేకుండా సంయమనం పాటించాలని లేకుంటే చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని డి. టి గిరీష్ హెచ్చరికలు జారీ చేశారు. ప్రజా తీర్పును ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆర్.ఐ రమేష్ అన్నారు. కార్యక్రమంలో పోలీస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సమసమాజ స్థాపనకు జక్కా పాటుపడ్డాడు



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** కమ్యూనిస్టు ఉద్యమ వ్యవస్థాపక నేతల్లో జక్కా వెంకయ్య ఒకనిగా ఉంటూ సమసమాజ స్థాపనకు పాటుపడ్డ కమ్యూనిస్టు నాయకుడు అని సిపిఎం పార్టీ నేతలు కొనియాడారు. మండల కేంద్రమైన అనంతసాగరంలోని తాజ్ కేఫ్ సెంటర్ వద్ద కామ్రేడ్ జక్కా వెంకయ్య 6 వ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శాసన సభ్యునిగా పనిచేసే నిరాడంబర జీవితాన్ని గడిపి పేద వర్గాల సమస్యలపై పోరాడిన మంచి మనిషి అని సిపిఎం పార్టీ నేతలు అన్నారు. అనంతరం పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు డాక్టర్ సుబ్బా రాయుడు, గాడి సుధాకర్, వేము పెంచలయ్య, ఉప్పలపాడు మస్తాన్, పెంచల నాయుడు, తిరుపాలు, వెంకటేష్, సామ్యూల్, రహమతుల్లా పార్టీ కార్యదర్శి అన్వర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## 657 పొగాకు బేళ్లు విక్రయం

**మర్రిపాడు మేజర్ న్యూస్:** జిల్లాలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి బుధవారం రైతులు 743 పొగాకు బేళ్లు తీసుకురాగా వాటిలో 657 బేళ్లను వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. వివిధ కారణాలవల్ల 70 బేళ్ళు వెనిదిరిగినట్లు వేలం నిర్వహణ అధికారి రాజశేఖర్ తెలిపారు. వాటిలో నో సెల్– 32, నోబిడ్ –31, సిఆర్ –7 గా పరిగణించబడ్డాయి. వేలంలో 26 కంపెనీలు పాల్గొని రూ.2,20,24,376 కోట్లను వెచ్చించి 78,933 వేల కేజీల పొగాకు కొనుగోలు చేశారు. కిలో గరిష్ట పొగాకు ధర 321 రూపాయలు పలుకుగా కనిష్టదర 205 పలికి సరాసరి మొత్తం మీద 279. 02 రూపాయలుగా నమోదయింది.

# కావలి నియోజకవర్గం

## న్యాయ విజ్ఞాన సదస్సుకు హాజరైన మెజిస్ట్రేట్ జి .విక్రమ సిన్హా.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్థానిక కారాగారం నందు మండల లోక్ అదాలత్ ఆధ్వర్యంలో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జి. విక్రమసిన్హా హాజరయ్యారు. కారాగారంలో విచారణలో ఉన్న ఖైదీలతో ఆయన మాట్లాడుతూ, సమాజంలో తప్పులు ప్రతి ఒక్కరు చేస్తారని ఆ తప్పులు సరిదిద్దుకొని మంచి మనసుతో బాహ్య ప్రపంచంలో జన జీవన స్రవంతిలో కలిసి ఉండాలని మరలా ఇటువంటి పొరపాట్లు చేసి కారాగరమునకు రాకూడదని వారు తెలిపారు. అలాగే కొన్ని చట్టాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో లీగల్ 8 మెంబర్ ఐ. సాయిప్రసాద్ మాలకొండారెడ్డి లోక్ అదాలత్ సిబ్బంది మరియు విచారణలో ఉన్న ఖైదీలు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో తరచూ ట్రాఫిక్ ఇక్కట్లు



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని ప్రధానరహదారిపై నిత్యం ట్రాఫిక్ స్థంభిస్తూ వాహనకారులు, ద్విచక్రవాహనకారులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. గతంలో రోడ్డును విస్తరించినా ఎక్కడబడితే అక్కడే దుకాణాలముందు వాహనాలు నిలుపుతుండడం, సోమశిల రోడ్డు సెంటర్వద్ద వాహనాలు అనంతసాగరం వైపు వెళ్ళాల్సిరావడం, అదీగాక ప్రాజెక్టు వద్దకు భారీ వాహనాలు వెళ్ళే సమయంలో మలుపువద్ద నిలిచిపోతుండడం తదితర కారణాలతో తరచూ ట్రాఫిక్ స్థంభిస్తుంటుంది. ఎక్కువగా సోమశిల రోడ్డు సెంటర్ వద్దనే ట్రాఫిక్ స్థంభిస్తుంటుంది. గతంలో దుకాణాల యజమానులు సక్రమంగా సహకరించనందున రోడ్డును ఎక్కువగా విస్తరించలేకపోయారు. మద్యలో డివైడర్లు ఏర్పాటు చేయడం, ఇరువైపులా దుకాణాల ముందు ద్విచక్ర, ఇతర వాహనాలను నిలుపుతుండడం, రోడ్డు అంచుల్లో తోపుడుబండ్ల వ్యాపారాలు తదితరాలతో ట్రాఫిక్ అవస్థలు తప్పడం లేదు. ఈవిషయమై మున్సిపల్, పోలీస్ అధికారులు దృష్టి సారించి పరిస్థితిని గమనించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఉత్తమ నైపుణ్యం కలిగిన ఇంజినీర్లను ఉద్యోగులుగా సమాజానికి అందిస్తున్న ఏకైక సంస్థ డి. బి.ఎస్. కళాశాల.




**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్థానిక మద్దూరు పాడు గ్రామంలో డివిఎస్ ఇంజనీరింగ్ కళాశాల సుమారు 15 సంవత్సరాల అనుభవంతో అత్యుత్తమ విలువలతో కూడిన విద్యను అందిస్తూ, క్రమశిక్షణ మరియు ఉత్తమ నైపుణ్యం కలిగిన ఇంజనీర్లను ఉద్యోగులుగా సమాజానికి అందిస్తున్న ఏకైక సంస్థ డిబీఎస్ కాలేజీదే అనిదీని కి అనుబంధంగా పాలిటెక్నిక్ కళాశాలను స్థాపించి పరిపూర్ణమైన శిక్షణ నైపుణ్యంతో విద్యార్థులను కళాశాల ప్రాంగణ ఎంపికలు నూటికి నూరు శాతం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ఉత్తమ విద్యార్థులుగా మరియు ఉద్యోగులుగా తీర్చిదిద్దడమే ఏకైక లక్ష్యమై కళాశాల వ్యవస్థాపకులు తెలిపారు. అంతేకాకుండా డిబిఎస్ కళాశాల పూర్తిగా వైఫై ప్రాంగణంగాను, విద్యార్థి నిత్య పర్యవేక్షణకై సిసి కెమెరాలు ఏర్పాటు చేసి అనేక అంతర్జాతీయ కంపెనీలతో ఎంఓఏ%శీ%లు కలిగి ఉన్న ఏకైక సమస్య డిబిఎస్ కళాశాల అని వారు తెలిపారు. అంతేకాకుండా అక్కడ విద్యార్థిని విద్యార్థులకు కావలసిన అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన ల్యాబ్ సౌకర్యం, విద్యను అందించే అధ్యాపకుల బృందము విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగించే సువిశాలమైన క్రీడా ప్రాంగణము, బాల బాలికలకు వేరువేరు హాస్టల్ వసతి మరియు నెల్లూరు, కందుకూరు, సింగరాయకొండ, వింజమూరు, అల్లూరు, మరియు కావలి పరిసర ప్రాంతాల నుండి ప్రతి విద్యార్థికి అందుబాటులో బస్ సౌకర్యం కూడా కలదని యాజమాన్యం తెలిపారు. అడ్మిషన్లు జరుగుతున్నాయని అవసరమైతే 9949984685 అను నెంబర్ ని కూడా సంప్రదించాలని తెలిపారు.

# ఆత్మకూరు మార్కెట్కమిటీకి గోడౌన్లకొరత



### -ప్రతిపాదనలు కాగితాలకే పరిమితం

**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఆత్మకూరులోని వ్యవసాయమార్కెట్కమిటీకి గోడన్లకొరత అనాదిగా తీవ్రంగా ఉండడంతో తగినంతగా ధాన్యం నిలువచేసే పరిస్థితి లేకుండా పోతోంది. ఈ కమిటికి గోడౌన్లు కావాలని గత పాలకవర్గ ప్రతినిధులు చేసిన ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమయ్యాయి. అప్పటి కేంద్ర,రాష్ట్ర మంత్రులు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదు. రైతుబంధు పథకం రైతులకు ఎంతో ప్రయోజనకరమని పదేపదే చెబుతుండే పాలకులు అందుకు తగినట్లుగా గోడౌన్లు సమకూర్చలేదు. గోడౌన్ల కొరత, వివిధ ఆంక్షలు తదితర కారణాలతో గత కొన్నేళ్ళుగా రైతు బంధుపథకం ద్వారా ఆశించినమేరకు రైతులు ధాన్యం నిలువచేయలేకపోయారు. నాలుగైదేళ్ళుగా పరిశీలిస్తుంటే ఈ మార్కెట్కమిటీకి ప్రధానంగా గోడౌన్ల కోరతే రైతుబంధుపథకానికి బెడదగా ఉంది. రైతులు రైతుబంధుపథకం ద్వారా మార్కెట్కమిటీలో ధాన్యాన్ని నిలువ చేస్తే ఆధాన్యం విలువలో 75శాతం నిధులు రుణాలుగా మంజూరు చేస్తారు. ఈకమిటీలో 2కోట్ల రూపాయలు నిధులు రైతుబంధుపథకానికి ఉన్నా గోడౌన్లకొరత వలన 1కోటి రూపాయల ధాన్యం కూడా నిలువచేయలేకపోతున్నారు. ఆత్మకూరులో కమిటికి 3 గోడౌన్లు, అనంతసాగరంలో ఒక గోడౌన్ ఉన్నాయి. 2500మెట్రిక్టన్నుల ధాన్యం మాత్రమే నిల్వ చేసే సామర్థ్యం ఉంది. అనంతసాగరంలో గోడౌన్ శిధిలమవ్వగా ఆత్మకూరులో ఒక గోడౌన్ దెబ్బతినగా మిగతా ఒక గోడౌన్ను రైతుభరోసాకేంద్రానికి ఇవ్వగా మిగతా ఒక్క గోడౌన్లోనే ధాన్యం నిల్వచేయాల్సి ఉండగా 1000మెట్రిక్టన్నుల నిల్వ సామర్థ్యం మాత్రమే కాగా ఆమేరకే రైతుబంధుపథకం ద్వారా రైతులు ధాన్యం నిల్వచేసుకున్నారు. దాంతో ఇంకా గోడౌన్లు కావాలని ఐదేళ్ళ క్రితం అప్పటి కమిటీ చైర్మెన్ కుడుముల సుధాకర్రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. గతంలో ఈనియోజకవర్గ తెలుగుదేశం ఇన్చార్జ్గా ఉన్న గూటూరు మురళీకన్నబాబు కూడా ఆత్మకూరు మార్కెట్కమిటీకి గోడౌన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 2000మెట్రిక్టన్నుల నిల్వసామర్థ్యం కలిగిన గోడౌన్ మంజూరుకు ప్రతిపాదించారు. కానీ గోడౌన్ల నిర్మాణాలకు నిధులు మంజూరుకాలేదు. సీజన్లో రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధరలు లేకుంటే రైతులు ధాన్యంను మార్కెట్కమిటీ గోడౌన్లలో నిల్వచేసుకోవడం, రైతుబంధుపథకం ద్వారా 75శాతం నిధులు రుణాలుగా వడ్డీలేనితరహాలో పొందడం జరుగుతుంటుంది. నిల్వ చేసే ధాన్యానికి భీమా సౌకర్యం కూడా ఉంటుంది. కానీ ఆత్మకూరు వ్యవసాయమార్కెట్కమిటీకి గోదాముల కొరత వలన 2010సంవత్సరంలో 110మంది రైతులు 1.10కోట్ల రూపాయల విలువగల ధాన్యం మాత్రమే నిల్వ చేశారు. 2011లో 34మంది రైతులు రైతులు ధాన్యం నిలువచేయగా ఫీజింగ్ అంటూ రెండు నెలలనంతరం 29మందికి 16.44లక్షలు మాత్రమే చెల్లించారు. 2012లో 5మంది రైతులుమాత్రమే ధాన్యం నిలువచేశారు. అయితే 10మంది రైతులుంటేనే వారికి రుణసౌకర్యం అన్న ఆంక్షలతో వారికి రుణం లభించలేదు. గత ఏడాది సీజన్లో రైతుబంధు పథకానికి 2కోట్ల రూపాయలు నిధులున్నా గోడౌన్లకొరత కారణంగా 1కోటి రూపాయల విలువిగల ధాన్యం మాత్రమే నిల్వచేసుకున్నారు. గోడౌన్ల మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన అప్పటి పాలకులు రాష్ట్ర మంత్రులకు, జాతీయస్థాయిలో ప్రముఖుడుగా ఉన్న ముప్పవరపు వెంకయ్యనాయుడు ద్వారా శిపార్సులు కూడా చేయించారు. అయినా ఫలితం లేకపోయింది. రెండేళ్ళ క్రితం ఆత్మకూరు వ్యవసాయమార్కెట్కమిటీ చైర్పర్సన్గా వైసిపికి చెందిన అల్లారెడ్డి అనసూయమ్మ నియమితులై బాధ్యతలు స్వీకరించారు. అప్పట్లో ఈనియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి గౌతంరెడ్డి రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, వాణిజ్య, జౌళి,నైపుణ్యాభివృద్ధి శాఖల మంత్రిగా కీలకంగా ఉన్నారు. ఇప్పటికైనా అనసూయమ్మ ఆధ్వర్యంలో మంత్రి గౌతంరెడ్డి ఆత్మకూరు కమిటీకి గోడౌన్లు మంజూరు చేయించాలని భావిస్తుండగా గతఏడాది ఫిబ్రవరిలో మేకపాటి గౌతంరెడ్డి గుండెపోటుతో హఠాన్మరణం పొందారు. అనసూయమ్మ పదవీకాలం కూడా ముగిసింది. ఇక నూతనంగా ఎవరు చైర్పర్సన్గా వస్తారో, వారు ఏమాత్రం గోడౌన్ల మంజూరుకు యత్నిస్తారో చూడాల్సి ఉంది. కాగా గ్రామాల్లో ఆర్బికెలు ప్రారంభించినందున అక్కడే గోడౌన్లు నిర్మిస్తారని, ఇక ఆత్మకూరులో అదనపు గోడౌన్లకు నిధులు మంజూరుచేసే పరిస్థితి లేదని కొందరధికారులు అభిప్రాయపడుతున్నారు. కానీ ఆత్మకూరు పట్టణం పెద్దదికావడం, ఇక్కడ అధికంగా ధాన్యం పండిస్తుండడం, పరిసరగ్రామాలు అధికంగా ఉన్నందున గోడౌన్ల ఆవశ్యకత మాత్రం అధికంగానే ఉంటుంది.

# సర్వేపల్లి నియోజకవర్గం

### దేవర దిబ్బ ఘటనపై అధికారులు విచారణ.



**ముత్తుకూరు మే 29( మేజర్ న్యూస్)** మండలంలోని పయనంపురం గ్రామపంచాయతీ దేవర దిబ్బ గిరిజన కాలనీ సంఘటనపై వేగవంతంగా రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేపట్టింది. బుధవారం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి చిన్న ఓబులేసు విచారణ చేశారు. గ్రామంలోకి వెళ్లి ఈ ఘటనపై ఆరా తీశారు. గిరిజన యువకుడైన ఈగ నరేష్ పై దాడిపట్ల అధికారులు స్పందించారు. గ్రామంలో గ్రామస్తులను విచారించారు. గ్రామస్తులు ఐకమత్యంగా ఉండాలని వివాదాలు పెట్టుకుంటే సహించమన్నారు. శాంతి భద్రతల పట్ల సఖ్యతగా ఉండాలన్నారు. పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉందని అదే విధంగా 144సెక్షన్ కూడా అమలు చేస్తున్నామని పోలీస్ శాఖ హెచ్చరించింది. ఈ విచారణలో సీఐ వెంకట్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు

### దేశ రాజధానిపై పగబట్టిన భానుడు

### ఢిల్లీలో రికార్డు ఉష్ణోగ్రత, 52.3 డిగ్రీల రికార్డు స్థాయి ఉష్ణోగ్రత..



**నెల్లూరు (మేజర్ న్యూస్ )**న్యూఢిల్లీలో ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా 52.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఉత్తర భారతంలో భానుడి భగభగలకు ప్రజలు అల్లాడిపోతున్నారు. దేశ రాజధాని ఢిల్లీ చరిత్రలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

ఢిల్లీలోని ముంగేష్‌పూర్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ స్థాయిలో 52.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదయ్యింది. ఒకవైపు దక్షిణ భారతదేశంలో అక్కడక్కడా తొలకరి జల్లులు పలకరిస్తుంటే.. ఉత్తర భారత దేశంలో ఎండల తీవ్రత విపరీతంగా పెరిగిపోయింది. ఊహించని స్థాయిలో, అంచనాలకు మించి పెద్ద ఎత్తున ఉష్టోగ్రతలు నమోదయ్యాయి. భానుడు ముఖ్యంగా ఢిల్లీ నగరంపై పగపడుతున్నాడు. ఎండల తీవ్రత కారణంగా ఢిల్లీతో పాటు ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. మరోవైపు ఢిల్లీలో నీటిని వృథా చేసిన వాళ్లకు వేల రూపాయల్లో జరిమానా విధిస్తున్నారు. ఎండల తీవ్రత పెరగడంతో ఢిల్లీలో విద్యుత్ డిమాండ్ పెరిగింది. 8,302 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరిగిందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. చాలా ప్రాంతాల్లో నీటి ఎద్దడి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల కారణంగా అనేక నగరాల్లో పాఠశాలలను మూసివేయడానికి, వేసవి సెలవులు మరిన్ని రోజులు పొడగించాలని డిమాండ్ వినిపిస్తోంది.

ఆరుబయట పనిచేసే వ్యక్తులు సన్ స్ట్రోక్ కు గురవుతున్నారు. ఉత్తర భారతదేశం రాజస్థాన్‌లోని ఫలోడి పట్టణంలో 2016లో నమోదైన ఆల్-టైమ్ రికార్డ్ వేడి తీవ్రత కంటే కూడా ఈరోజు నమోదైన ఎండ తీవ్రత పెరిగింది. గతంలో 51 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు అయినట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. వేడిమి కారణంగా మూగ జీవాలు తలదాల్చుకునేందుకు చోటు లేక తల్లడిల్లుతున్నాయి. దాహం, తాపం తీర్చుకునేందుకు అవకాశం లేక అనేక ఇబ్బందులు పడుతున్నాయి.

# దేవలదిబ్బ వివాదం........ రాజకీయ పార్టీలకు సంబంధం లేదు.

## కృష్ణపట్నం సర్కిల్ సిఐ వెంకటరెడ్డి.

**ముత్తుకూరు, మే 28 (మేజర్ న్యూస్)** పైనంపురం గ్రామపంచాయతీ దేవర దిబ్బ గిరిజన సంఘంకు చెందిన ఈగ నరేష్ పై రెండు రోజుల క్రితం జరిగిన దాడి విషయం రాజకీయ పార్టీలకు సంబంధం లేదని కృష్ణపట్నం సర్కిల్ సిఐ వెంకటరెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం ఆయన పోలీస్ స్టేషన్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడడం జరిగింది. ఈగ నరేష్ టిడిపి పార్టీకి చెందిన వాడని ఇతనిపై దాడి చేసిన బల్లెం వెంకట రమణయ్య ఆయన అనుచరులు అదే పార్టీకి చెందిన వారని సిఐ అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఏజెంట్ గా బల్లెం పని చేశారని దర్యాప్తులో గుర్తించినట్లు సిఐ పేర్కొన్నారు. ఈ వివాదం రాజకీయ పార్టీలకు సంబంధం లేదని ఆయన అన్నారు. ప్రజలందరూ శాంతియుతంగా ఉండాలని కోరారు. దాడి విషయంలో వచ్చిన వదంతులు ఎవరు కూడా నమ్మొద్దని సూచించారు.



ఎన్నికల కోడ్ అమలులో ఉందని శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదని సిఐ హెచ్చరించారు. ఈ దాడి పై కృష్ణపట్నం పోలీస్ స్టేషన్ నందు పోలీస్ కేసు నమోదు చేశామన్నారు. ఈ సమావేశంలో ఎస్సై శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# దిష్టిబొమ్మగా ఆర్అండ్‌బి అతిథిగృహం





## -మూతపడిఉన్న పిఆర్ అతిథిగృహం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఏదేని భవనాల నిర్మాణాలు ప్రారంభిస్తే వాటిని పూర్తిచేయడంలో తీవ్ర జాప్యం, నిర్మించిన వాటిని సక్రమంగా వినియోగించకపోవడం పరిపాటిగా మారింది. అందుకు నిదర్శనంగా నిలువెత్తు సాక్ష్యంగా ఆత్మకూరుపట్టణంలోని సోమశిల మార్గంలో చెరువుకట్ట వద్ద ఆర్అండ్‌బి శాఖకు చెందిన అతిథిగృహం నిర్మాణం ఒకటికాదు,రెండుకాదు 10సంవత్సరాలుగా దిష్టిబొమ్మలా దర్శనమిస్తోంది. ఆత్మకూరులో పంచాయతీరాజ్ అతిథిగృహం మండలపరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఉందని, ఆర్అండ్‌బి అతిథిగృహం నెల్లూరుపాళెంలో ఉందని, అందువలన ఒక అతిథిగృహం అవసరమని 2011లో అప్పటి రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి భావించారు. వెంటనే 50లక్షల రూపాయలు మంజూరు చేయించారు. 2012లో టెండరు ప్రక్రియ పూర్తిచేసి 2013లో పనులు ప్రారంభించారు. శ్లాబ్‌లెవల్‌కు నిధులు పూర్తయ్యాయంటూ పనులు నిలిచిపోయాయి. ఏళ్ళు గడుస్తుండగా ప్రభుత్వం 30లక్షల రూపాయలు మంజూరు చేశారు. దాంతో మళ్ళీ కొంతమేరకు పనులు చేసి వదిలేశారు. కాగా మండలపరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న పంచాయతీరాజ్ అతిథిగృహం రెండేళ్ళుగా మూతపడి ఉంది. గతంలో బాగా వినియోగంలో ఉండేది. విద్యుత్‌బకాయిలు లక్షలరూపాయల్లో పేరుకుపోయి చెల్లించనందున సరఫరా నిలిచిపోవడంతో ఈ అతిథి గృహం మూతపడిందని, బకాయిలు చెల్లించేందుకు నిధుల కొరతతో తీయలేకున్నామని అధికారులు చెబుతున్నారు. ఆర్అండ్‌బి భవనానికి రంగులు మాత్రం వేశారు. ఇక పెయింటింగ్, విద్యుత్, ఫర్నిచర్, తదితర పనులకు మళ్ళీ 25లక్షల రూపాయలకు ప్రభుత్వంకు ప్రతిపాదనలు పంపారు. ఆనిధులు మంజూరైతే ఇప్పటికైనా పనులు వేగవంతం చేస్తే మరో ఏడాదిలోపైనా పూర్తవుతుందని భావిస్తున్నారు. పిఆర్ అతిథిగృహం మూతపడినందున దెబ్బతింటుందని, విద్యుత్ బకాయిలు చెల్లించి మరమ్మత్తులు చేయిస్తే వినియోగంలోకి వస్తుంది. ఆత్మకూరులో ఆర్డీవో,తహాశిల్దారు, తదితర కార్యాలయాల భవనాలు 2012లోనే మంజూరై 2014లో పనులు ప్రారంభించినా ఇంకా నేటికీ పూర్తికాలేదు. అయితే ఈభవనాల ప్రారంభోత్సవాలు మాత్రం జరిగిపోయాయి. అదేకోవలో ఉన్న అతిథిగృహాల గురించి అధికారాలు, పాలకులు పూర్తిచేయించి వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సర్వత్రా కోరుతున్నారు.

## జూన్ 3, 4, 5 తేదీల్లో మద్యం అమ్మకాలపై నిషేధం: డి. జి. పి



**నెల్లూరు (మేజర్ న్యూస్ )**ఏపీ కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని డీజీపీ హరీశ్ గుప్తా వెల్లడించారు. జూన్ 3, 4, 5 తేదీల్లో మద్యం అమ్మకాలను నిషేధించాలని అన్ని జిల్లాల అధికారులను ఆదేశించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని హోటల్స్, లాడ్జీలలో తనిఖీలు చేసి అనుమానితులను అదుపులోకి తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వార్తలనూ ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## జూన్ 3న పవన్ కీలక సమావేశం



**నెల్లూరు (మేజర్ న్యూస్ )**ఏపీలో ఎన్నికల కౌంటింగ్ దగ్గరపడుతున్న వేళ జనసేనాని పవన్ కల్యాణ్ రంగంలోకి దిగనున్నారు. జూన్ 3న మంగళగిరిలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయానికి పవన్ వెళ్లనున్నారు. ఆ రోజు మధ్యాహ్నం పార్టీ నేతలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నారు. జూన్ 4న జరిగే ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పార్టీ కార్యాలయం నుంచి పవన్ పర్యవేక్షించనున్నారు.

## కౌంటింగ్ ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్ )** సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో చేపడుతున్న ఏర్పాట్లను అధికారులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ పరిశీలించారు. రోజువారీ తనిఖీల్లో భాగంగా బుధవారం సాయంత్రం కనుపర్తిపాడులోని ప్రియదర్శిని కళాశాలలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ లను కలెక్టర్ పరిశీలించారు. స్ట్రాంగ్ రూములను పరిశీలించుకునేందుకు వచ్చిన ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఒక రాజకీయ పార్టీ ప్రతినిధితో కలిసి ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గ ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను కలెక్టర్ పరిశీలించారు. స్ట్రాంగ్ రూములను పర్యవేక్షిస్తున్న కంట్రోల్ రూమ్ ను పరిశీలించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు పరిశీలించుకునేందుకు సీసీటీవీ లతో ఏర్పాటుచేసిన రూమ్ ను సందర్శించారు. తొలుత కౌంటింగ్ కేంద్రంలో చేపడుతున్న కౌంటింగ్ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కౌంటింగ్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లను ఎటువంటి లోటుపాట్లు లేకుండా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట నెల్లూరు సిటీ, కోవూరు, కందుకూరు రిటర్నింగ్ అధికారులు వికాస్, సేదు మాధవన్, విద్యాధరి, మున్సిపల్ అధికారులు ఉన్నారు.

## గెలుపుపై ఎవరి ధీమా వారిదే?

### కొనసాగుతున్న బెట్టింగ్ పర్వం



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అభివృద్ధిని చూసి ఆనం కు ఓటు వేశారని... ప్రజలకు అందుబాటులో ఉండి మేకపాటి గ్రామ సమస్యలు తీర్చారని గెలుపు మాదంటే మాది అంటూ ఇరు పార్టీల మండల నేతలు ఎవరి గెలుపు దీమా వారు వ్యక్తం చేస్తున్నారు.గతంతో పోల్చుకుంటే ఈసారి ఓటింగ్ శాతం పెరగడం అందున మహిళా ఓటర్లు ఎక్కువ వారి హక్కును వినిగించుకోవడం జరిగింది. మండలంలో స్తబ్దుగా, సైలెంట్ గా ఓటింగ్ జరిగిన తీరు గమనిస్తే గట్టి పోటీ ఇద్దరు నేతల మధ్య ఉంది. ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఎక్కువ శాతం ఓటర్లు టిడిపి వైపు మొగ్గ చూపారని కొందరు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరలా పొందాలని ఆకాంక్షించే క్రమంలో ఓటింగ్ శాతం పెరిగిందని మరికొందరు అంటున్నారు. మరి నాలుగు రోజుల్లో ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ జరగనున్న తరుణంలో మండలంలో అభ్యర్థుల గెలుపుపై బెట్టింగులు జోరు అందుకున్నాయి. ఈ నేపథ్యంలో అందరిలోనూ ఉత్కంఠ ఆసక్తి నెలకొని ఉంది. ఇప్పటివరకు వివిధ సంస్థలు, మీడియాలో వెల్లడిచేసిన అంచనాల ఎగ్జిట్ పోల్స్ మీద చర్చ జరుగుతుంది. ఈవీఎంలలో నిక్షిప్తమైన ఓటింగ్ సరళి ఎవరిని గెట్టి ఎక్కిస్తుందో, ఎవరి పుట్టే ముంచుతుందో మరికొన్ని రోజుల్లో తేలనుంది.ఈసారి ఎన్నికలు ఆనం, మేకపాటి ల భవితవ్యాన్ని తేల్చడం కంటే ఓటర్లకు నగదు పంపకం, నిర్వహణ చేసిన ఇరు పార్టీల నాయకులకు మాత్రం నాలుగు రాళ్లు వెనకేసుకున్నారు వారి భవిష్యత్తు ఖర్చులకు లక్షల్లో మిగులుచుకున్నారు అన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. మండలంలో వైసీపీకి మెజారిటీ మూడు వేలు లోపు అయినా వస్తుంది అన్న ధీమాకు కౌంటర్గా టిడిపి 1500 నుంచి 2000 సాధిస్తాం అంటోంది. మండలంలోనూ గత సార్వత్రిక ఎన్నికలతో పోల్చుకుంటే ఓటింగ్ శాతం 3.4% పెరిగింది. పెరిగిన ఈ శాతం ఓట్లు మెజారిటీ పై స్పష్టమైన ప్రభావం చూపనుంది.

# ఆంధ్రప్రదేశ్ లో కాకరేపుతున్న పోస్టల్ పంచాయితీ

### అర్ధరాత్రి తర్వాతే మొత్తం ఫలితాలు...!

**నెల్లూరు (మేజర్ న్యూస్) ఆంధ్రప్రదేశ్‌లో పెరిగిన బ్యాలెట్ ఓట్లు అనేక వివాదాలకు కారణమవుతున్నాయి. అదే టైంలో లెక్కింపుపై కూడా ప్రభావం చూపబోతున్నాయి. అర్ధరాత్రి దాటిన తర్వాత పూర్తి ఫలితాలు వచ్చే ఛాన్స్.**



ఆంధ్రప్రదేశ్‌లో పోస్టల్ బ్యాలెట్ల వివాదం నానాటికి ముదురుతోంది. రాష్ట్రంలో తొలిసారిగా భారీ సంఖ్యలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరిగింది. ఎన్నికల సిబ్బందితో పాటు పోలింగ్ కేంద్రాలకు రాలేని వృద్ధులకు కూడా పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించడంతో బ్యాలెట్ ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు ఐదున్నర లక్షలకు పైగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నట్లు సమాచారం. ప్రతి పోస్టల్ బ్యాలెట్‌పై ఆర్వోలు సంతకం చేయాల్సి ఉండగా, కొందరు చేయలేదు. దీంతో ఆర్వో సంతకం లేకపోయినా, ఆర్వో సీల్ లేకపోయినా వాటిని కూడా లెక్కించాలని కోరుతూ ఎన్డీఏ నేతలు కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. సానుకూలంగా స్పందించిన ఈసీ.. ఆర్వో సంతకం, సీల్ లేని వాటిని కూడా లెక్కించాలని ఆదేశాలిచ్చింది.

**వైసీపీ అభ్యంతరం .....**

పోస్టల్ బ్యాలెట్‌ను తిరస్కరించాల్సిన పరిస్థితి వస్తే లోపలి కవర్ తెరవకుండా తిరస్కరించాలని, అది కూడా ఫారం-13ఏలోని డిక్లరేషన్, ఫారం-13సీ లోని కవర్ బీ లోపల కనిపించని పక్షంలో తిరస్కరించవచ్చుంటూ ఈసీ సూచించింది. అలాగే డిక్లరేషన్‌పై ఓటర్లు సక్రమంగా సంతకం చేయకపోయినా, లోపభూయిష్టంగా ఉన్నా తిరస్కరించవచ్చని తెలిపింది. అంతేతప్ప ఆర్వో సంతకానికి, బ్యాలెట్ చెల్లుబాటుకి సంబంధం లేదని స్పష్టం చేసింది. ఈసీ నిర్ణయంపై అధికార వైసీపీ నేతలు తీవ్ర అభ్యంతరం చెబుతున్నారు. ఎన్డీఏ నేతల విజ్ఞప్తి తర్వాత ఈసీ నిబంధనలు మార్చడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కింపుపై ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్ కుమార్ మీనా ఇచ్చిన ప్రత్యేక గైడ్ లైన్స్‌పై అభ్యంతరం తెలిపారు.

**ఎక్కడా లేనిది ఇక్కడే ఎందుకు.....?**

గెజిటెడ్ అధికారం సంతకం పెట్టి స్టాంప్ వేయాలని గతంలో చెప్పారని, ఇప్పుడు కొత్తగా స్టాంప్ వేయకపోయినా సరే ఆమోదించాలని ఎలా చెబుతారని మాజీ మంత్రి పేర్ని నాని అభ్యంతరం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేనిది ఇక్కడే ఎందుకు తీసుకొచ్చారని ఆయన ప్రశ్నించారు. ఈసీ ఇచ్చిన ఆదేశాలు గొడవలకు దారి తీసే అవకాశం ఉందని, ఈ నిబంధనలపై పునరాలోచించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ఎన్నికల కమిషన్‌లో లేని సడలింపులతో కూడిన మార్గదర్శకాలు జారీ చేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు వైసీపీ నేతలు రాష్ట్ర ఎన్నికల అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. ఇక కౌంటింగ్ కేంద్రాల్లో అధికార ప్రతిపక్షాల మధ్య ఎన్ని యుద్ధాలు చూడాల్సి ఉంటుంది. అభ్యంతరాలతో ఓట్ల లెక్కింపు అంత సులువుగా, వేగంగా జరగదనే వాదన వినిపిస్తోంది.

**ఓట్ల లెక్కింపు చుక్కలే..!**

సాధారణంగా ఓట్ల లెక్కింపు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుతో ప్రారంభం అవుతుంది. పోస్టల్ బ్యాలెట్ పూర్తయిన తరువాత ఈవీఎం కంట్రోల్ యూనిట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం అవుతుంది. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు, కంట్రోల్ యూనిట్ లెక్కింపునకు 30 నిమిషాల సమయం ఉంటుంది. పోస్టల్ బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లను వేర్వేరుగా లెక్కించినా ఫలితాలు లెక్కింపు వేగంగా చేపట్టడం అంత సులువు కాదు. అధికారుల లెక్కల ప్రకారం ఈవీఎంలు ఒక్కో రౌండు లెక్కించడానికి సగటున 25 నిమషాల సమయం పట్టవచ్చు. కొన్ని రౌండ్లు 25 నిమిషాలలోపే పూర్తయ్యే అవకాశం ఉంది.

**అర్ధరాత్రి దాటాకే క్లారిటీ .....**

ఒక్కో నియోజకవర్గం ఈవీఎంల లెక్కింపునకు 8 నుంచి 10 గంటల సమయం పడుతుంది. మధ్యాహ్నం భోజన విరామం ఒక గంట సమయం తీసివేస్తే సాయంత్రం 7 నుంచి 8 గంటల వరకు కంట్రోల్ యూనిట్ల లెక్కింపు జరుగుతుంది. బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు మరో రెండు నుంచి మూడు గంటలు సమయం పడితే రాత్రి 11 గంటలకు కూడా లెక్కింపు పూర్తయ్యే అవకాశాలు లేవు. కొన్ని నియోజకవర్గాల్లో హోరాహోరీ పోటీ ఉండే అవకాశం ఉండడంతో వాటిలో చివరి రౌండు ముగిసే వరకు ఫలితం తేలని పరిస్థితి ఉంటుంది. కౌంటింగ్ ప్రక్రియ అంతా పూర్తి చేసి తుది ఫలితాలు రావడానికి అర్ధరాత్రి అయ్యే అవకాశం ఉంది.

**ఆర్వోలదే బాధ్యత .....**

పోస్టల్ బ్యాలెట్లు చెల్లకపోతే ఆ బాధ్యత రిటర్నింగ్ అధికారులదేనని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ఓట్లు చెల్లకపోవడం ఎన్నికల ప్రక్రియలో లోపంగా పరిగణించాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. గంటల తరబడి క్యూలైన్లో నిలబడి ఉద్యోగులు బాధ్యతగా ఓటు వేశారని, ఆ ఓటు చెల్లదంటే ఆ బాధ్యత ఎవరు తీసుకుంటారని ప్రశ్నించారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను సరళతరం చేయాల్సిన అవసరం ఉందని సూర్యనారాయణ డిమాండ్ చేశారు.

# ఉత్కంఠ తెరకు ఐదు రోజులే...!





## ఉదయగిరి లో జోరు మీదన్న ఇరుపార్టీలు నియోజకవర్గమంతా పందెం సందడి

**జలదంకి (మేజర్ న్యూస్)** ఎన్నికల పోలింగ్ పూర్తయిన రాజకీయం మాత్రం మంచి కాక మీద ఉంది ఏ పార్టీ గెలుస్తుందని పక్కన పెడితే గ్రామాల్లో మాత్రం రాజకీయం వేడి మాత్రం తగ్గునట్టు లేదు చోట మోట నేతలు ఇప్పటికే ఊర్లు వదిలి ఆధ్యాత్మిక పర్యటన కేంద్రాల్లో పర్యటిస్తుంటే.. లోకల్ నేతలు మాత్రం మా పార్టీ గెలుస్తుంది అంటే కాదు మా పార్టీ గెలుస్తుందంటూ పందాలు కాస్తున్నారు.ఇదిలా ఉంటే వృద్ధులు రచ్చబండలు మీద, మహిళలు సైతం వీధి కులాయిలు వద్ద రాజకీయ రణరంగం సృష్టిస్తున్నారు.ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత పోలింగ కు సుదీర్ఘకాలం వ్యవధి ఉండడంతో ఎన్నికల వ్యయం పెరగడంతో క్యాడర్ను నిరంతరం సంరక్షించుకోవడానికి ఎక్కువ మొత్తాన్నివ్యయం చేయడం అభ్యర్థులకు తలనొప్పిగా మారింది.ఎన్నికల పోలింగ్అయిందనేసరికి కౌంటింగ్ సమయం ఎక్కువ రోజులు ఉండడంతో అభ్యర్థులు ఆందోళనకు లోనయ్యారు. ఎలాగూ ఎన్నికలు కోసం రాత్రింబవళ్లు కష్టపడి తిరగడంతో ఇప్పుడైనా రిలాక్స్ కోసం ఊరు వదిలి వేరే ప్రాంతాలకు సేదదీరెందుకు వెళ్లారు.అసలు నేతలు ఇలా ఊర్లో లేకపోయినారాజకీయ సందడి గ్రామాల్లో మునిగితేలుతున్నాయి.ఏయే గ్రామాలకు ఏయే పార్టీకి ఎన్ని ఓట్లు పడ్డాయి లెక్కలు వేసుకుంటూనే అందులో మన ఓట్లు ఎన్ని ప్రత్యర్థికి పార్టీకి ఎన్ని అనే వాదోప వాదనలతో ఎక్కడ చూసినా సందడే కనిపిస్తుంది.మరో ఆరు రోజుల్లో అధికారం యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తుంది. జూన్ 4న గెలిచేది ఎవరో.. ఓడేది ఎవరో తెలియనంది .కానీఅంతవరకుఆగలేక ఇప్పటి నుంచే తల రాత్రులను ఎవరు చెబుతారు అని ముందే ఫలితంరాబట్టే ప్రయత్నం చేస్తున్నారు. తమకు అనుకూలంగా ఫలితం రాకపోతే వెంటనేలెక్కల్లోనూ కొందరు నేతలు తనముక లై పోతున్నారు. ఈసారి ఫలితం తమదే అంటున్నట్టుగా ప్రధాన పార్టీ లా ముఖ్య నేతలు వ్యవహరించడం క్యాడర్లో గందరగోళానికి దారితీస్తుంది. ఓటర్ నాడీ ఎవరికి అంత పట్టకపోయినా ఊహించని విధంగా పెరిగిన ఓటింగ్ శాతం పై మాత్రం ఇరు పార్టీల నేతలు ఆశలు పెట్టుకున్నారు. తగ్గినట్టుగానే ఎవరు ప్రణాళికలు వారు అమ్ములు చేసుకునేందుకు దాతహతా హలాడుతున్నారు.సరిగ్గా ఆరు రోజుల్లో కౌంటింగ్ పూర్తి కానుంది.ఎన్ని రోజులు ఉత్కంఠకు ఆరోజు తెరపడునుంది. ఆ రోజు కోసం అందరూ ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.రాష్ట్రంలో ఉదయగిరి కి ప్రత్యేకత ఉంది.